
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
మంగళవారం, 14 మే 2024



ఓటు వేసిన భద్రాద్రి కలెక్టర్

ఓటు వేసిన ఖమ్మం కలెక్టర్ దంపతులు



భద్రాద్రి జిల్లా బంగారుచెలక గ్రామ పంచాయతీలో బారులు తీరిన ఓటర్లు

పోటెత్తిన ఓటరు





ఓటర్లకు నమస్కరిస్తున్న రఘురాంరెడ్డి



ఓటు వేసిన నామా దంపతులు



ఓటు వేసిన వినోద్‌రావు దంపతులు

ప్రశాంతంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్

- ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో 75.19 శాతం పోలింగ్ నమోదు
- అసెంబ్లీ సెగ్మెంట్లలో... అత్యధికం పాలేరులో 83.30, అత్యల్పం ఖమ్మంలో 62.50 శాతం
- పోలింగ్ కేంద్రాల వద్ద బారులు... ఉత్సాహంగా ఓటేసిన జనం..
- ఉదయం కళకళ.. మధ్యాహ్నం వెలవెల.. సాయంత్రం కిటకిట..
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల పహారాలో పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి
- పోలింగ్ కేంద్రాల వద్ద ఓటింగ్ సరళిని పరిశీలించిన అభ్యర్థులు
- అవాంఛనీయ సంఘటనలు లేకుండా ముగిసిన పోలింగ్
- ఊపిరి పీల్చుకున్న ఇరు జిల్లాల అధికార యంత్రాంగం



లోక్‌సభ ఎన్నికల వారీగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పోలింగ్ శాతాలు

ఖమ్మం, మే 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): లోక్‌సభ ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియ ముగియడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో పోలింగ్ నిర్వహణ కోసం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సుమారు 10వేల మందిని ఎన్నికల నిర్వహణకు వినియోగించారు.

వాతావరణం అనుకూలించడంతో ఓటర్లు ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్న ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లిలో సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరగ్గా.. మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉన్న కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో ఉదయం 7గంటలకు మొదలై సాయంత్రం 4 గంటలకే ముగిసింది.

పట్టణాల్లో మొదట కొంత మందకొడిగా ఉన్నప్పటికి తర్వాత పుంజుకుంది. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో 75.19శాతం పోలింగ్ జరిగింది. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 62.50శాతం, పాలేరులో 83.30శాతం, మధిరలో 81.30శాతం, వైరాలో 80.56 శాతం, సత్తుపల్లిలో 80.00 శాతం, కొత్తగూడెంలో 66.17 శాతం, అశ్వారావుపేట 80.36శాతం పోలింగ్ నమోదయింది. ఖమ్మం పట్టణంలో ట్రాన్స్‌జెండర్లు అంతా కలిసి వచ్చి ఓటు వినియోగించుకున్నారు. వృద్ధులు సైతం వాతావరణం చల్లగా ఉండడంతో ఉత్సాహంగా ఓటు వేశారు.

సత్తుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఈవీఎం అరగంట పాటు మొరాయించింది. దీంతో వెంటనే సంబంధిత టెక్నికల్ సిబ్బంది వచ్చి మరమ్మతులు చేయడంతో తిరిగి పోలింగ్ ప్రారంభమైంది. ఏన్కూరు మండలం రాయమాధారంలో ఎన్ఎస్‌పీ కాలువపై బ్రిడ్జి నిర్మించడం లేదంటూ గ్రామస్థులు ఓట్లు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఉదయం 7:30గంటలకే మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఓటర్లు బారులు తీరారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు పోలింగ్ బూత్‌ల ముందు తమతమ అభ్యర్థుల గుర్తులు చూపెట్టారు.

అభ్యర్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు లోక్‌సభ నియోజకవర్గంలో ఎవరికి వారు పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పోలింగ్ శాతం అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావులు నియోజకవర్గంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తూ కార్యకర్తలు, నాయకులను కలిసి పోలింగ్‌పై ఆరాతీశారు.

సాయంత్రం ఆరుగంటల తర్వాత ఈవీఎంలను ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లులోని (మిగతా 7వ పేజీలో...)

ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో పోలింగ్ తీరు తెన్నూ..

అసెంబ్లీ సెగ్మెంట్	మొత్తంఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
ఖమ్మం	3,24,073	2,02,545	62.50
పాలేరు	2,40,806	2,00,591	83.30
మధిర	2,22,160	1,80,616	81.30
వైరా	1,93,389	1,55,794	80.56
సత్తుపల్లి	2,43,943	1,95,154	80.00
కొత్తగూడెం	2,47,494	1,63,766	66.17
అశ్వారావుపేట	1,59,174	1,27,912	80.36
మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో...			
భద్రాచలం	1,52,683	1,05,122	68.85
ఇల్లెందు	2,25,097	1,58,805	70.55
పినపాక	2,03,790	1,34,501	66.00

సమష్టి కృషితో ఎన్నికలు సక్సెస్

- కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం కలెక్టరేట్, మే 13: అన్నిస్థాయిల అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో ఖమ్మం పార్లమెంట్‌కు సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం 75.19శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన తెలిపారు. జిల్లాలో అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగియడం పట్ల ఓటర్లకు, ప్రజలకు, రాజకీయ పార్టీలకు, పోలీస్ అధికారులకు, ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉదయం 7గంటలకే ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగిందన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆధ్వర్యంలో శాంతిభద్రతలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందన్నారు.



కాంగ్రెస్‌కే మళ్లీ ప్రజల ఆశీర్వాదం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, మే 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా నిలిపేందుకు, ప్రజాసంక్షేమం కోసం లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ కాంగ్రెస్‌ను ఆశీర్వదించారన్న నమ్మకం పోలింగ్ సరళిని బట్టి తెలుస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో తుమ్మల తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను నిర్ణయించేందుకు జరుగుతున్న ఈ సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో సమర్థవంతమైన పరిపాలన, ప్రజాహితం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శక్తిని అందించేలా ప్రజలు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు.



ఓటు ఒక వజ్రాయుధం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మధిర, మే 13: దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలకున్న ఆయుధం ఓటేనని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మధిరలో సోమవారం ఓటువేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఆ అవకాశంతో మంచి నేతను, ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. లౌకికవాదం మన జీవన విధానమన్నారు. ప్రజాస్వామ్యం మీద మన పునాదులు ఉన్నాయని తెలిపారు. అటువంటి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, సంపదను, వనరులను, వ్యవస్థలను, కాపాడుకొనేందుకు మనకు కావాల్సిన ప్రభుత్వాన్ని ఎన్నుకొనేందుకు ఈ ఓటు హక్కును ఒక ఆయుధంగా వినియోగించుకోవాలని సూచించారు.



17 స్థానాలనూ గెలుచుకుంటాం..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కల్లూరు, మే 13 దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు మతతత్వ పార్టీలను దూరంగా ఉంచాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. కల్లూరు మండలం నారాయణపురంలో సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్‌ను ఆదరించాలన్నారు. మతతత్వ పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలోకి వెళ్తుందని మంత్రి పేర్కొన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ రిజర్వేషన్లు కాపాడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కేంద్రంలో బీజేపీ వచ్చే అవకాశం లేదని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. తెలంగాణలో 17పార్లమెంట్ స్థానాలతో పాటుగా కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు, మంత్రి సోదరుడు ప్రసాదరెడ్డి, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కె.కిరణ్‌కుమార్, నోటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'మహబూబాబాద్'లో ప్రశాంతం

- సాయంత్రం 5 గంటల వరకు 68.60 శాతం పోలింగ్
- నేడు పూర్తి స్పష్టత ఇవ్వనున్న అధికారులు
- సాంఘిక సంక్షేమ గురుకులానికి ఈవీఎంల తరలింపు 7



7

స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన

ఈవీఎంలు

శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల వద్ద బందోబస్తు



శ్రీకృష్ణ మృత దేహం

పోలింగ్ వేళ

విషాదాలు

- గుండెపోటుతో ఉద్యోగి, ఇద్దరు ఓటర్ల మృతి 6



- పోలింగ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటన
- రోడ్డు కావాలన్న పెద్దతోగు గ్రామస్థులు
- అధికారుల హామీతో ఓటు వేసిన జనం 6

అభివృద్ధి జరగడం లేదని ఓటర్ల నారాజ్



పగటి వేళ

బూత్‌లు వెలవెల

6

భానుడి ప్రతాపం.. బయటకు రాని ఓటర్లు



ఎవరి ధీమా వారిదే...

- 3 లక్షల మెజారిటీపై కాంగ్రెస్ ధీమా
- విజయంపై బీఆర్ఎస్ విశ్వాసం
- మోదీ ఇమేజ్‌తో గెలుపు తమదే అంటున్న బీజేపీ

ఖమ్మం, మే 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో రాజకీయపార్టీలు, కార్యకర్తలు, నాయకులు ఎవరికి వారు సమీక్షలతో తమదే గెలుపు అన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితోపాటు ఎమ్మెల్యేలు, ఇతర జిల్లా, నియోజకవర్గ నాయకులు మెజారిటీ ఓటర్లు కాంగ్రెస్‌కే జైకొట్టారని, బీఆర్ఎస్ ఓటు బ్యాంకుకు బీజేపీ కొంత నష్టం చేసిందని, దీంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వచ్చిన 2,66,162ఓట్ల ఆధిక్యం కంటే 3లక్షల వరకు ఆధిక్యం ఉంటుందని కాంగ్రెస్ నేతలు విశ్లేషిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్-సీపీఐ కూటమికి 7,33,293ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థులకు 4,67,631 ఓట్లు లభించాయి. బీజేపీ, జనసేన కూటమికి 16976 ఓట్లు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ శాతం 83శాతంపైగా పోలింగ్ జరిగింది.

లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్తుతం 75.19శాతం ఉంది. సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల సర్వేను బట్టి కాంగ్రెస్ నేతలు తమ అంచనాల్లో పడిన పోలైన ఓట్లలో 55శాతం పైగా తమకే లభిస్తాయని, 30శాతానికిపైగా బీఆర్ఎస్‌కు , 10శాతం బీజేపీకి ఓట్లు పడే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు బీఆర్ఎస్ ఓటుబ్యాంకు బీజేపీకి కొంత బదిలీ అయిందని, పోలింగ్‌శాతం తగ్గినా మెజారిటీ అసెంబ్లీ కంటే లోక్‌సభలోనే అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నాయి. బీఆర్ఎస్ కూడా అంచనాలు ఎలా ఉన్నా ఓటర్లు తమవైపే ఆసక్తి చూపించారని, కాంగ్రెస్ పాలనకు విరక్తిగా ఓట్లు వేశారని స్వల్ప మెజారిటీతో నైనా గెలిచి తీరుతామని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఎన్నికల అనంతరం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వర్‌రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుతోపాటు మాజీ ఎమ్మెల్యేల సండ్ర వెంకటవీరయ్య, జడ్పీచైర్మన్ కమల్‌రాజ్ తదితరులు గ్రామాల్లో పోలింగ్‌శాతంపై ఆరా తీశారు. బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ తదితరులు ఎన్నికల తర్వాత మండలాల వారీగా పోలింగ్ శాతాన్ని బీజేపీకి పడిన ఓటింగ్ తీరును కేడర్‌ను అడిగి తెలుసుకున్నారు. అయితే బీజేపీలో కూడా మోదీ ప్రభావంతో ఎన్డీయే కూటమి బలంతో విజయం తమవైపే ఉంటుందని కేడర్ పేర్కొంటున్నది.

ఇంకు పడింది..



కల్లూరు మండలం నారాయణపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



పోలింగ్ బూత్‌లో రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి



ఖమ్మంలో ఓటు వేసిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర



మాజీ మంత్రి పువ్వాడ అజయ్ దంపతులు



సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి



వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



తెల్దారుపల్లిలో ఓటు వినియోగించుకున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



గుండాల మండలంలోని పెద్దతేగులో నిరసన



రేగళ్ల గ్రామంలో ఓట్లను బహిష్కరించిన ప్రజలు



కొమ్ముగూడెంలో గ్రామస్థుల ఆందోళన

అభివృద్ధి జరగడం లేదని ఓటర్ల నారాజ్

- పోలింగ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటన
- రోడ్డు కావాలన్న పెద్దతోగు గ్రామస్థులు
- సాగు, తాగునీటి కోసం గొల్లగూడెం ప్రజలు..
- పట్టించుకోవడం లేదని కొమ్ముగూడెంలో...
- అధికారుల హామీతో ఓటు వేసిన జనం

గుండాల/లక్ష్మీదేవిపల్లి/ఇల్లెందు రూరల్, మే13: తమ ప్రాంతాలను ఎవరూ పట్టించుకోవడం లేదని, అభివృద్ధి పనులు జరగడం లేదని, సంక్షేమ పథకాలు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజలు పలుచోట్ల ఆందోళనకు దిగారు. పోలింగ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. అధికారులు హామీ ఇవ్వడంతో ఓటు వేసేందుకు కదిలారు.

గుండాల మండలంలోని పెద్దతోగు గ్రామంలో 81మంది ఓటర్లు ఉండగా అదే గ్రామంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఆ కేంద్రంలో 21మంది, గుండాల పోలింగ్ కేంద్రంలో 60మంది ఓటు వేయాల్సి ఉంది. అయితే 60మంది ఓటర్లు 16కి.మీ. దూరంలోని గుండాలకు వెళ్లి ఓటు వేయాలి. దీంతో పాటు ముత్తాపురం గ్రామం నుంచి పెద్దతోగుకి 6కి.మీ. రోడ్డు సౌకర్యం లేదని, సౌకర్యం కల్పించాలని, ఓటు హక్కు తమ గ్రామంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. సుమారు రెండు గంటల పాటు ధర్నా చేశారు. సమాచారం అందుకున్న గుండాల సీఐ రవీందర్, తహసీల్దార్ ఇమన్యూయోల్, ఎంపీడీఓ సత్యనారాయణ ఆ గ్రామం వెళ్లి గ్రామస్థులతో మాట్లాడారు. రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయని, ఫారెస్ట్ అనుమతుల వల్ల ఆలస్యం అవుతుందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. వచ్చే ఎన్నికల నాటికి అందరి ఓటు గ్రామంలోనే ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ధర్నా ఉపసంహరించుకొని గుండాల వెళ్లి ఓటు వేశారు.

లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామపంచాయతీలోని గొల్లగూడెం గ్రామస్థులు ఓటింగ్‌ను బహిష్కరించారు. గ్రామంలోని 99, 96 పోలింగ్‌కేంద్రంలోని సుమారు 250మంది ఓటర్లు గ్రామ సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదంటూ, తమకు స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు ఓటును వేయమంటూ బహిష్కరించారు. తాగు నీరు, డ్రైనేజీ, రోడ్ల తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణా రెడ్డి గ్రామానికి చేరుకుని మాట్లాడారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అనడంతో గ్రామస్థులు ఓటు వేయడానికి ముందడుగు వేశారు.

అధికారులు, నాయకులు తమను పట్టించుకోవడం లేదని ఇల్లెందు మండలం లచ్చగూడెం గ్రామపంచాయతీ కొమ్ముగూడెం తండావాసులు పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. తహసీల్దార్ కోట రవికుమార్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, సీఐ కరుణాకర్ వేర్వేరుగా గ్రామస్థులతో చర్చించారు. గ్రామ సమస్యలు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు ద్వారా సేవ చేసే మంచి నేతలను ఓటు ద్వారా ఎన్నుకోవాలని కోరారు. గ్రామస్థులను నచ్చజెప్పి పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

కాల్వపై వంతెన కోసం..

ఏన్కూరు, మే13: పొలాలకు వెళ్లేందుకు అడ్డుగా ఉన్న ఎన్నెస్పీ కాల్వపై వంతెన నిర్మించాలని రాయమాదారం గ్రామస్థులు పోలింగ్‌ను బహిష్కరించారు. ఎన్నో ఏళ్ల నుంచి సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆందోళనకు దిగారు. పోలింగ్ కేంద్రం ఎదుట సుమారు గంటసేపు ఆందోళన చేశారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు ఎస్ఐ బాదావత్ రవి గ్రామస్థులతో మాట్లాడారు.



ఆందోళన చేస్తున్న రాయమాదారం రైతులు

పగటి వేళ బోసిపోయిన బూత్‌లు

- భానుడి ప్రతాపంతో బయటకు రాని ఓటర్లు

ఖమ్మం, మే 13 (ఆంధ్రజ్యోతి): పోలింగ్ రోజున ఉదయం 10గంటల వరకు ఆకాశం మేఘావృతంగానే ఉన్నప్పటికీ ఆ తర్వాత మాత్రం భానుడు తన ప్రతాపాన్ని చూపించాడు. 11 గంటలు దాటినప్పటి నుంచి నిప్పులు కురిపించాడు. దీంతో ఓటర్లు మధ్యాహ్నం 12గంటల సమయంలో పోలింగ్ బూత్‌కు వచ్చేందుకు వెనకడుగు వేశారు. ఫలితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వందల సంఖ్యలోని బూత్‌లు ఆ సమయంలో ఖాళీగా దర్శనమిచ్చాయి. కొన్ని బూత్‌లలో ఎన్నికల అధికారులు మినహా ఎవరూ లేకపోగా.. మరికొన్ని బూత్‌లలో ఒకరిద్దరు మాత్రమే ఉన్నారు.

ఎన్నికల అధికారులు బులెటెన్‌ను రెండు గంటలకు ఒకసారి ఇవ్వగా.. ఉదయం 9గంటలకు, 11 గంటలకు మధ్య 19.32 శాతం వ్యత్యాసం ఉండగా.. 11 తర్వాత మధ్యాహ్నం 1గంటకు ఇచ్చిన బులెటెన్‌లో 19.07శాతం వ్యత్యాసం ఉంది. అనంతరం మూడు గంటలకు ఇచ్చిన బులెటెన్‌లో మాత్రం పోలింగ్ శాతం వ్యత్యాసం తగ్గింది. మధ్యాహ్నం 1 గంట నుంచి మూడు గంటల మధ్యలో మాత్రం 13.04 శాతం పోలింగ్ పెరిగింది. ఉదయం వేళ వాతావరణం చల్లబడి ఉండటంతో చిన్నపిల్లల తల్లులు, వృద్ధులు ఓటు హక్కును ముందుగానే వినియోగించుకున్నారు.

తన ఓటు తనకు వేసుకోని రఘురాం రెడ్డి



ఖమ్మంలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న ఆర్ఎస్ రఘురాంరెడ్డి

ఖమ్మం, మే13(ఆంధ్రజ్యోతి): ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తన ఓటు తనకు వేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. రామసహాయం రఘురామరెడ్డి ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. కానీఆయన ఓటు మాత్రం మహబూబాబాద్ మండలం మాదాపురం గ్రామంలో ఉంది. దాంతో లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో తన ఓటు హక్కును వినియోగించుకోవాల్సి వచ్చింది. దాంతో ఆయన మాదాపురంలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ బూత్ నెంబర్ 282 లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన ఖమ్మం పార్లమెంటు పరిధిలోని పలు ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.



పెనుగోలు గుట్టలపై నుంచి కిందకు దిగి 17 కి.మీ. కాలినడకన వచ్చిన పెనుగోలు గిరిజనులు

గుట్టలు దిగి.. వాగులు దాటి

- ఓటు వేసిన 16 మంది ఆదివాసీలు

భద్రాచలం, మే 13: వాజేడు మండలంలోని పెనుగోలు గుట్టలపై కొన్ని దశాబ్దాలుగా నివసిస్తున్న గిరిజనులు సుదూర ప్రయాణం చేసి ఓటు వేశారు. సోమవారం మూడు గుట్టలు, మూడు వాగులు దాటి 16 కి.మీ దట్టమైన అటవీ ప్రాంతంలో నడిచి వచ్చి వాజేడు మండల కేంద్రంలోని జంగాలపల్లి పోలింగ్ కేంద్రంలో 15 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పెనుగోలులో మొత్తం 48 మంది ఓటర్లుండగా అందులో 15 మంది ఓటర్లు మాత్రమే పోలింగ్‌కు హాజరయ్యారు. కాగా వీరు అటవీ మార్గం వరకు చేరుకునేందుకు ప్రత్యేక ఆటోను ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ గుట్టలపై ఉన్న పెనుగోలు గ్రామస్తులు ఇదే రీతిలో ఓటుపై తమ చైతన్యాన్ని చాటుతూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం.

పోలింగ్ వేళ విషాదాలు

- గుండెపోటుతో ఉద్యోగి, ఇద్దరు ఓటర్ల మృతి

అశ్వారావుపేట/వైరా, మే 13: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమవారం లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గుండెపోటుతో ఓ ఉద్యోగి, ఇద్దరు ఓటర్లు మృతి చెందారు. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని 165 నెం. నెహ్రూనగర్ పోలింగ్ బూత్‌లో ఏపీవోగా విధులు నిర్వరిస్తున్న శ్రీకృష్ణ (55) అనే ఉద్యోగి ఉదయం 11గంటల సమయంలో గుండెపోటుతో అక్కడికక్కడే పడిపోయాడు. వెంటనే అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లు తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన శ్రీకృష్ణ కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. మరో ఘటనలో అశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామానికి చెందిన కాశీ నాగేశ్వరరావు (54) అదే మండలంలోని వాగొడ్డుగూడెం పోలింగ్ బూత్‌లో ఓటు వేసి వస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందాడు. మరో ఘటనలో ఖమ్మం జిల్లా వైరా మండలంలోని తాటిపూడి గ్రామంలో ఓటు వేసేందుకు బయలుదేరిన ఒక వృద్ధుడు ఇంట్లోనే కుప్పకూలాడు. తాటిపూడి గ్రామంలో కొల్లిపాక వీరస్వామి (68) తమ ఇంటికి సమీపంలోని పోలింగ్ బూతులో ఓటేసేందుకు పోలింగ్ స్లిప్పు పట్టుకొని బయల్దేరుతుండగా గుండెపోటుతో ఒక్కసారిగా కుర్చీలోనే కుప్పకూలిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు.

ఓటేసిన 'నాలుగు తరాలు'

భద్రాచలం, మే 13: భద్రాచలంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో నాలుగు తరాలకు చెందిన కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డితో పాటు ఆయన తల్లి కాశమ్మ, కుమారుడు నరసింహారెడ్డి, మనవడు విష్ణువర్ధన్‌రెడ్డి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగు కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నా..

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు



ఓటు వేసిన అనంతరం గెలుపుధీమా వ్యక్తం చేస్తున్న నామా

ఖమ్మం కార్పొరేషన్, మే13: పోలింగ్ సరళిని బట్టి ప్రజలు బీఆర్ఎస్ పక్షాన నిలిచారని తెలుస్తుందని, ఖమ్మం ఎంపీగా తాను అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నానని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఎన్నెస్పీరోడ్‌లోని కవిత పీజీ కళాశాలలోని పోలింగ్‌కేంద్రంలో తన ఓటు హక్కును కుటుంబసభ్యులతో కలిసి వినియోగించుకున్నారు. భార్య చిన్నమ్మ, సోదరులు నామా సీతయ్య, నామా రామారావు, నామ కృష్ణయ్య కుమారులు నామా పృథ్వితేజ, భవ్యతేజ, కోడళ్లతో కలిసి నామా పోలింగ్ కేంద్రానికి వచ్చి, ఓటువేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓటర్లు బీఆర్ఎస్ పక్షాన నిలిచి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అండగా ఉన్నట్లు స్పష్టమైందన్నారు.

సమస్యాత్మక కేంద్రాలకు సీపీ

- బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

ఖమ్మం క్రైం మే 13: లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ సందర్శించారు. ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని ఎంవీ పాలెం, తెల్దారుపల్లి, పిండిప్రోలు, కాచిరాజుగూడెం, ఖమ్మం నగరంలోని రమణగుట్ట, ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కాలేజీ, వైరా, ఏన్కూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై పోలింగ్ అధికారులతో మాట్లాడారు. ఎవరికి ఇబ్బందులు లేకుండా వరుసక్రమంలో వెళ్లి ఓటును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. క్రమపద్ధతిలో పోలింగ్ బూత్‌లోకి ఓటర్లను అనుమతించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. అలాగే ఓటు వేసిన వారిని పోలింగ్ కేంద్రాలలో వేచి ఉండకుండా బయలకు పంపించాలన్నారు. పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలోనే ఓటింగ్‌కు వచ్చేవారి వాహనాల పార్కింగ్ చేసుకునేలా, పోలింగ్ కేంద్రాలకు వచ్చిపోయే వారికి అంతరాయం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని పోలీసు సిబ్బందికి సూచనలిచ్చారు. ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల బందోబస్తు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.



ఓటర్లతో మాట్లాడుతున్న సీపీ సునీల్‌దత్

మహబూబాబాద్‌లో ధర్మమే గెలుస్తుంది

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్

భద్రాచలం, మే 13: ఈసారి జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటులో ధర్మమే గెలుస్తుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ అన్నారు. భద్రాచలంలో పలు కేంద్రాల్లో సోమవారం ఓటింగ్ సరళిని పరిశీలించిన ఆయన కొద్దిసేపు పాత్రికేయులతో మాట్లాడారు. ప్రజలు ధర్మంవైపు ఉన్నారని అధర్మానికి ఓటమి తప్పదని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేదని పేర్కొన్నారు.



ఓటర్లకు నమస్కరిస్తున్న బలరాం

ఓటేస్తూ ఫొటో..!

- సోషల్ మీడియాలో షేర్‌చేసిన యువకుడు

టేకులపల్లి, మే 13: మండలంలోని పెగళ్లపాడు 169వ పోలింగ్ బూత్‌లో ఓ యువకుడు ఈవీఎంలో ఓటు వేస్తూ సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీశాడు. టేకులపల్లి మండలం ప్రగళ్లపాడు పంచాయతీ తూర్పుగూడేనికి చెందిన జాటోత్ నరేష్ నిబంధనలకు విరుద్ధంగా సోమవారం ఉదయం ఈవీఎంలో ఓటు వేస్తూ ఫొటోలు తీశాడు. మహబూబాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేస్తున్నట్టు ఉన్న ఆ ఫొటోను తరువాత అతడు వాట్సాప్ గ్రూపులలో షేర్ చేశాడు. వీటిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో నరేష్‌పై టేకులపల్లి పోలీసులు కేసునమోదు చేసి విచారణ చేపట్టారు.



సరిలేరు మీకెవ్వరు..

- మావోయిస్టుల ఇలాఖాలో ఏఎస్పీ, ఓఎస్డీ బుల్లెట్‌పై ప్రయాణం



చర్ల, మే 13: ఎన్నికల్లో విధ్వంసకర సంఘటనలకు తావివ్వకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మావోయిస్టుల ఇలాఖాలో బుల్లెట్‌పై ఓఎస్డీ, మరో మోటార్ సైకిల్‌పై ఏఎస్పీ తిరుగుతూ బలగాలకు ఆదేశాలు ఇచ్చారు. పోలింగ్ ముగిసే వరకు ప్రతీ పోలింగ్ కేంద్రానికి తిరుగుతూ ఎప్పటికి అప్పుడు పర్యవేక్షణ చేశారు. పోలింగ్ ముగిసిన తరువాత ఈవీఎం తరలించే బస్సు రక్షణగా ఉండి ఎన్నికల తంతుని ముగించారు. అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన తిప్పాపురం, ఉంజుపల్లి, చిన్నమిడిసిలేరు, పెద్దమిడిసిలేరు పోలిగ్ కేంద్రాల్లో భారిగా బలగాలను మోహరించారు. రహదారులపై ఎప్పటికప్పుడు బాంబ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు.

ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు

జూలూరుపాడు, మే 13: రాష్ట్రంలో ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. సోమవారం జూలూరుపాడులోని బీఆర్ఎస్ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని ప్రజలకు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసగించిందని ఆరోపించారు. 5 కులాలకు చెందిన వారికి మంత్రి వర్గంలో స్థానం కల్పించకపోవటంతో ఆయా సామాజిక వర్గాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఎన్నికల కో-ఆర్డినేటర్ గుండాల కృష్ణ, పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చావా వెంకటరామారావు, రాంమూర్తి, శేషయ్య, తిరుపతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వద్దిరాజు రవిచంద్ర

ప్లస్‌టూ ఫలితాల్లో హార్వెస్ట్ విజయదుందుభి


ప్లస్‌టూ విద్యార్థులతో విద్యాసంస్థల యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి మే 13: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ)సోమవారం విడుదల చేసిన ప్లస్ టూ ఫలితాల్లో నగరంలోని హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి విజయదుందుభి మోగించారని విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డిలు తెలిపారు. పాఠశాలకు చెందిన జిఘ్నేష్ కృష్ణ ప్రసాద్ 500 మార్కులకు గాను 495 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచాడని తెలిపారు. రాజ్‌వర్థన్ 494, సాయి సుజయ్ 485, పునిత్ 481, జశ్వంత్ 480, లిఖిత్‌సాయి 475, కె. ప్రణయ్ నంజన్ 470 మార్కులు సాధించారని తెలిపారు. 26 మంది 450కి పైగా, 83 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించారని పేర్కొన్నారు.

పది ఫలితాల్లో .....

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ)సోమవారం విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించి అగ్రస్థానంలో నిలిచారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. పాఠశాలకు చెందిన పి. అన్విదారెడ్డి 500 మార్కులకు గాను 493, పార్థవి 488, ధాత్రిజ 487, వత్సిక్‌చౌదరి 486, ఆశ్రితా సత్య 485, సాయి అక్షిత 485, అనన్య483, హర్షిత్ 481, లక్షిత 481 మార్కులు సాధించారని తెలిపారు.


పదోతరగతి విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

శాస్త్రవేత్త లక్ష్యంగా చదువు కొనసాగిస్తా: జిఘ్నేష్ కృష్ణ ప్రసాద్



భవిష్యత్‌లో శాస్త్రవేత్త లక్ష్యంగా చదువు కొనసాగిస్తా. తల్లితండ్రులు రవిచంద్ర ప్రసాద్ వ్యాపారి, రజిత ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. హార్వెస్ట్‌లో ఎం బైపీసీ విద్యార్థిని కాబట్టి మెయిన్స్, నీట్ పరీక్షలు రాసే అవకాశం కలగింది. మెయిన్స్‌లో 2251 ర్యాంక్ సాధించాను. నీట్ లో కూడా మంచి ర్యాంక్ వచ్చే అవకాశం ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో విజయం సాధించాను.

తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువస్తా: రాజ్‌వర్థన్



తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహంతో మెయిన్స్‌లో విజయం సాధించాను. తల్లితండ్రులు ఫణికుమార్, కవితా రాణి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. హార్వెస్‌లో తొమ్మిదేళ్లుగా చదువుతున్నాను. మెయిన్స్‌లో 2,666 ఓపెన్ క్యాటగిరీ సాధించాను. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో విజయం సాధించానని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మంచి శాస్త్రవేత్త కావాలని ఉంది.

శ్రీచైతన్య ప్రభంజనం


విద్యార్థులతో విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీవిద్య

ఖమ్మం ఖానాపురంహవేలి మే 13: సీబీఎస్ఈ పదోతరగతి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాల టాప్ మార్కులతో ప్రభంజనం సృష్టించిందని విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. 500 మార్కులకు గాను పాఠశాలకు చెందిన యస్ మనోన్మయి 491, జి. తన్మయి 483, వి. కీర్తి 481, వి. వర్షిత్ 480, యస్. మధు సన్విత 479 మార్కులు సాధించారని తెలిపారు. సబ్జెక్టుల వారీగా 120 మంది విద్యార్థులు ఏ గ్రేడ్ లు, 30 మందికి 450కి పైగా మార్కులు సా ధించారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సి బ్యాచ్, యస్ బ్యాచ్ ప్రోగ్రాములతో విద్యాబోధన కొనసాగిస్తూ జాతీయ పోటీ పరీక్షలకు విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నామన్నా రు. విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సాయిగీతిక, చేతన్‌మాధుర్, కృష్ణారావు, ప్రిన్సిపాల్ టీఎల్ఎన్ శర్మ, నాగప్రవీణ పాల్గొన్నారు.

న్యూలిటిల్‌ఫ్లవర్ హవా


విద్యార్థులతో న్యూలిటిల్‌ఫ్లవర్ యాజమాన్యం

వైరా, మే 13: పదోతరగతి, సీబీఎస్ఈ ఫలితాల్లో వైరాలోని న్యూలిటిల్‌ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. 66మంది విద్యార్థులు పరీక్షలు రాసి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. 65మంది ప్రథమ, ఒక విద్యార్థి ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. కుర్రా స్వాత్య అనే విద్యార్థిని 500మార్కులకుగానూ 482 మార్కులతో(97శాతం)మొదటి స్థానంలో నిలిచారు. కొప్పురావూరి తేజస్విని 95 శాతం, పిల్లలమర్రి జ్ఞాన ప్రద్యుమ్న 94శాతం, టీబెల్లి వెంకట కృష్ణ 93శాతం, వడ్డే శ్రీముఖి 91 శాతం మార్కులతో జాతీయస్థాయి ఫలితాల్లో ముందంజలో ఉన్నారు. అలాగే పదోతరగతి ఫలితాల్లో 156మంది విద్యార్థులు పరీక్షలు రాసి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. తేజీచరణ్ అనే విద్యార్థి 500మార్కులకుగానూ 488మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పిఘామేశ్వరరావు, డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్, ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూవ్, ఏవో నర్సింహారావు అభినందించారు.

బ్లూమింగ్ మైండ్స్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఖానాపురంహవేలి మే 13: సీబీఎస్ఈ పదోతరగతి ఫలితాల్లో నగరంలోని బ్లూమింగ్ మైండ్ సెంట్రల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ అశోక్‌రెడ్డి తెలిపారు. ఏ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులు యస్ జయశ్రీ, కె రోహిత్, పి. పూజ, టి. వర్షిత, ఎ .రోహితలు సాధించారని పేర్కొన్నారు. ప్రతిభ సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ సత్యనారాయణరెడ్డి, కరస్పాండెంట్ అశోక్‌రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి. కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ అశోక్‌రెడ్డి

గోర్కి విజయఢంకా


ప్రతిభ చాటిన అక్షర, దక్షిత

ఖ మ్మం ఖానాపురంహవేలి మే 13: సెంట్రల్ బోర్డ్ అఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ ఈ)సోమవారం విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో నగరంలోని గోర్కిపబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయఢంకా మోగించారని పాఠశాల సెక్రటరి, కరస్పాండెంట్ డాక్టర్ పి. గోర్కి తెలిపారు. పాఠశాలకు చెందిన పి. అక్షర 500 మార్కులకు గాను 480, టి. దక్షిత 475, జి. గాయత్రి 474 మా ర్కులు సాధించారని తెలిపారు. 12 మంది విద్యార్థులకు 450కు పైగా, 400లకు పైగా 36 మంది మార్కులు సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.

శ్రీవిద్యాస్ అభ్యాసన విజయభేరి

ఖమ్మం ఖానాపురంహవేలి మే 13: సోమవారం సీబీఎస్ఈ ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో నగరంలోని శ్రీవిద్యాస్ అభ్యాసన విజయభేరి మోగించిందని పాఠశాల డైరెక్టర్లు నాగేంద్రకుమార్, గొల్లపూడి రాంప్రసాద్, యం చైతన్య కృష్ణలు తెలిపారు. పాఠశాలకు చెందిన కార్తికారెడ్డి 500 మార్కులకుగాను 426, రామానుజ పార్థు 413, సుశాంత్ 398 మార్కులు సాధించారని తెలిపారు. ప్రతిభ సాధించిన విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

పోటెత్తిన ఓటరు

(5వ పేజీ తరువాయి)

శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఏడుస్ట్రాంగ్‌రూంల్లో భద్రపరిచారు. ఇక్కడ కేంద్ర భద్రతా బలగాలు రక్షణగా నిలిచాయి. మొత్తంమీద ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలింగ్ సాఫీగా సాగింది. ఖమ్మం లోక్‌సభ రిటర్నింగ్ అధికారి వీపీ గౌతమ్, సీపీ సునీల్‌దత్‌లు ఎన్నికల నిర్వాహణ ప్రక్రియను పర్యవేక్షించారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. సీసీ కెమేరాలతో రికార్డు చేశారు. ఖమ్మం లోక్‌సభలో 16,31,039 మంది ఓటర్లకుగాను 1896 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రశాంతంగా, సాఫీగా నిర్వహించగలిగారు. ఆదివారం రాత్రి కొన్నిచోట్ల వర్షం పడినా పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బంది జరగలేదు.

ఓటేసిన ప్రముఖులు....

ఖమ్మం జిల్లా మధిరలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సతీమణి నందినితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఖమ్మంలోని గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో ఓటువేశారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కల్లూరు మండలం నారాయణపురంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

అలాగే కేంద్రమాజీమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఇందిరానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మంరూరల్ మండలం సాయిగణేష్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు మధిరరూరల్ మండలం కంభంపాడులో ఓటు వేశారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ వైరాలో ప్రభుత్వ పాఠశాలలో ఓటువేశారు. ఖమ్మం బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి నామా నాగేశ్వర్‌రావు... కవిత పీజీ కాలేజీలో భార్య చిన్నమ్మతో పాటు కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అంబేడ్కర్ గురుకుల కళాశాలలో కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేశారు. మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఖమ్మంలోని హార్వెస్టు పాఠశాలలో ఓటు వేశారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలులో ఎమ్మెల్సీ తాతా మధు ఓటువేశారు.

జిల్లాపరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ వైరా మండలం కొప్పుల గ్రామంలో ఓటు వేశారు. బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు తన స్వగ్రామం ములకలపల్లి మండలం తిమ్మంపేటలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. కల్లూరు మండలం నారాయణపురంలో బీజేపీ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్‌చార్జి పొంగులేటి సుధాకరొరెడ్డి ఓటు వేశారు. కాగా ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి తన ఓటు తాను వేసుకోలేక పోయారు. ఆయన ఓటు మహబూబాబాద్ నియోజవర్గంలోని మాదాపురంలో ఉండడంతో అక్కడ ఓటు వేశారు. ఖమ్మం ఫారెస్టు కార్యాలయంలో కలెక్టర్ వీపీ గౌతమ్ తన సతీమణితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తమతమ నియోజవకర్గాల్లో ఓటు వేశారు.

ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల నవభారత్ ఎదురుగా ఉన్న 72 పోలింగ్ కేంద్రంలో, ఎస్పీ రోహిత్ రాజు కొత్తగూడెంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ శ్రీ ఇంక్లైన్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విద్యానగర్‌కాలనీలోని పోలింగ్‌కేంద్రంలో ఓటు వేశారు.

స్ట్రాంగ్‌రూమ్‌లకు చేరిన ఈవీఎంలు

» శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల వద్ద పకడ్బందీ బందోబస్తు » జూన్ 4న కౌంటింగ్..

ఖమ్మం కలెక్టరేట్, మే 13: అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తం అయ్యాయి. ఎవరు విజేతో తెలియాలంటే 23 రోజుల పాటు నిరీక్షించాల్సిందే. సోమవారం పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి తరలించారు. మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ పూర్తయిన తర్వాత వాటిని ఇక్కడికి తరలించారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూంలలో ఈవీఎంలను భద్రపరిచారు. ఈవీఎంలకు మూడంచెల భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వీపీగౌతమ్ తెలిపారు.

ఓట్ల లెక్కింపు జూన్ 4న నిర్వహించనున్న నేపథ్యంలో ఈ 23రోజుల పాటు స్ట్రాంగు రూంకు మొదట పారామిలటరీ దళాలు కాపలా ఉంటాయి. రెండో దశలో సాయుధ దళాల పహారా ఉంటుంది. మూడో దశలో సివిల్ పోలీసులు కాపలా కాయనున్నారు. 24గంటల పాటు అత్యంత కట్టుదిట్టంగా ఇక్కడ భద్రతను ఏర్పాటుచేశామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు స్ట్రాంగ్ రూంను పరిశీలించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



ఎన్నికల సామాగ్రిని తీసుకువస్తున్న సిబ్బంది

పట్టణాల్లో తగ్గిన పోలింగ్

ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గాల వారీగా...

	2019లోక్‌సభ			203అసెంబ్లీ			ప్రస్తుతం		
నియోజకవర్గం	మొత్తంఓట్లు	పోలైన ఓట్లు	శాతం	మొత్తంఓట్లు	పోలైన ఓట్లు	శాతం	మొత్తంఓట్లు	పోలైన ఓట్లు	శాతం
ఖమ్మం	2,93,658	1,92,392	65.51	3,22,996	2,36,224	71.43	3,24,073	2,02,545	62.50
పాలేరు	2,16,758	1,79,847	82.97	2,36,287	2,16,851	91.77	2,40,806	2,00,591	83.30
మధిర	2,10,483	1,71,234	81.35	2,21,326	1,96,364	88.72	2,22,160	1,80,616	81.30
వైరా	1,83,450	1,45,081	79.08	1,93,069	1,69,407	87.74	1,93,389	1,55,794	80.56
సత్తుపల్లి	2,30,508	1,79,928	78.05	2,43,118	2,15,349	88.57	2,43,943	1,95,154	80.00

» ఖమ్మం, కొత్తగూడెం నియోజకవర్గాల్లో వెనుకబడిన ఓటింగ్
» ఖమ్మం లోక్‌సభలో 75.19 శాతం నమోదు
»2019లో 75.3 శాతం, 2014లో 81.88 శాతం నమోదు

ఖమ్మం, మే 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో గతంతో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో స్వల్పంగా పోలింగ్ శాతం తక్కువ నమోదైంది. గత పార్లమెంటు ఎన్నికలతో పోల్చుకుంటే కేవలం 0.1 శాతం పోలింగ్ తగ్గింది. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో 75.19 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 16,31,309 మంది ఓటర్లు ఉండగా.. 12,26,581 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే ఖమ్మం, కొత్తగూడెం నియోజవర్గాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఖమ్మంలో 62.50 శాతం, కొత్తగూడెం 66.17 శాతం పోలింగ్ నమోదుకాగా మిగతా అన్నింటిలోనూ 80 శాతం పైగా పోలింగ్ నమోదు అయింది.

2019 పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటులో 75.30 శాతం పోలింగ్ నమోదు కాగా, ఆ ఎన్నికల్లో మొత్తం 15,13,809 మంది ఓటర్లకు గాను 11,39,848 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2014 ఎన్నికల్లో 81.88 శాతం పోలింగ్ నమోదుకాగా మొత్తం 14,40,267 మంది ఓటర్లకుగాను 11,79,236 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో మొత్తం 12,24,371 మంది ఓటర్లు ఉండగా 9,34,700 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భద్రా ద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 9,88,238 మంది ఓటర్లు ఉండగా.. 6,90,106 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి జిల్లాలో నమోదైన పోలింగ్ శాతాన్ని పరిశీలిస్తే ఖమ్మం జిల్లాలో 76.34, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 69.83 శాతం సగటు పోలింగ్ శాతం నమోదైనట్లుగా తెలుస్తోంది.

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో 69.27 శాతం పోలింగ్ నమోదైంది. ఆ నియోజకవర్గంలో 2019లో మొత్తం 14,24,385 మంది ఓటర్లకుగాను 9,83,707 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 69.06 శాతం పోలింగ్ నమోదైంది. 2014 ఎన్నికల్లో 13,87,288 మంది ఓటర్లకుగాను 11,20,853 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 80.79 శాతం నమోదైంది. కాగా 2019 ఎన్నికలతో పోల్చుకుంటే మహబూబాబాద్ నియోజకవర్గంలో స్వల్పమోతాదులో పోలింగ్ శాతం పెరిగినట్లుగా తెలుస్తోంది.

కొత్తగూడెం జిల్లాలోని నియోజకవర్గాల వారీగా...

	2019లోక్‌సభ			203అసెంబ్లీ			ప్రస్తుతం		
నియోజకవర్గం	మొత్తంఓట్లు	పోలైన ఓట్లు	శాతం	మొత్తంఓట్లు	పోలైన ఓట్లు	శాతం	మొత్తంఓట్లు	పోలైన ఓట్లు	శాతం
కొత్తగూడెం	2,28,709	1,53,015	66.90	2,43,846	1,87,920	77.06	2,47,494	1,63,766	66.17
అశ్వారావుపేట	1,50,243	1,16,930	77.82	1,55,961	1,36,224	87.34	1,59,174	1,27,912	80.36
భద్రాచలం	1,45,550	93,209	64.03	1,48,661	1,18,129	79.46	1,52,683	1,05,122	68.85
ఇల్లెందు	2,08,748	1,43,281	68.63	2,19,569	1,78,339	81.22	2,25,097	1,58,805	70.55
పినపాక	1,87,015	1,25,680	67.20	1,98,402	1,59,883	80.58	2,03,790	1,34,501	66.00

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

● ఒకరికి గాయాలు

పాల్వంచ, మే 13: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన పాల్వంచ మండలంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులుతెలిపిన వివరాల ప్రకారం.. బూర్గంపాడు మండలం వేపలగడ్డకు చెందిన షేక్ సమీర్(22), తన స్నేహితుడు మడకం సతీష్‌తో కలిసి ద్విచక్రవాహనంపై పని నిమిత్తం కొత్తగూడెం వెళ్లి వస్తుండగా, పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామ శివారులో జాతీయ రహదారిపై రెండు ఎడ్లు పోట్లాడుకుంటున్న క్రమంలో, వాటిని తప్పించబోయిన బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడ్డాడు. దీంతో అతడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న సతీష్ తీవ్రగాయాలతో బయటపడ్డాడు. సతీష్ వెంటనే మృతుడి తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. మృతుడి తండ్రి మహమ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

● అనంతారంలో ఇరువురికి గాయాలు

జూలూరుపాడు: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో యువకుడికి గాయాలైన సంఘటన మండలంలోని అనంతారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. మండలంలోని శంభూనిగూడెం బి. కాంతారావు అనే యువకుడు ఓటు వేసేందుకు చంద్రుగొండ నుంచి తన మేనకోడలు రెండేళ్ల చిన్నారిని తీసుకొని ద్విచక్ర వాహనంపై శంభూనిగూడెం గ్రామానికి వెళ్తుండగా, అనంతారం పాఠశాల సమీపంలో జూలూరుపాడు వైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం రెండు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో యువకుడు కాంతారావుకు తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ముగిసిన శ్రీరామ పునర్వసు దీక్ష

» శ్రీరామదీక్షితుల గిరి ప్రదక్షిణ, వెండిరథ సేవ
» తొలిసారి ఆలయ ప్రాంగణంలో పునర్వసు దీక్షా కార్యక్రమాలు


ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరామదీక్షాస్వాములు

భద్రాచలం, మే 13: భద్రాచలంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీరామపునర్వసు దీక్ష సం ప్రదాయబద్ధంగా ముగిసింది. సోమవారం పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో శ్రీరామ పునర్వసు దీక్ష విరమణ కార్యక్రమాలను ఆలయ ప్రాంగణంలోనే నిర్వహించినట్లు దేవస్థానం అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ విధంగా దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో శ్రీరామ పు నర్వసు దీక్ష కార్యక్రమాలు నిర్వహించడం ఇదే తొలిసారి.


శ్రీరామ పునర్వసు దీక్ష ముగిసిన తరుణంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన శ్రీరామదీక్షితులతో భద్రా ద్రి రామాలయ ప్రాంగణం రామనామ స్మరణతో మారు మ్రోగింది. వేకువ జాము నుంచే భక్తులు పవిత్ర గోదావరికి చేరుకొని పుణ్య స్నానాలు ఆచరించి తమ ఆరాధ్య దైవమైన సీతారామచంద్రస్వామిని దర్శించారు. అనంతరం రామాలయంలోని నిత్యకల్యాణ మండపం ఆవరణలో శ్రీరామదీక్షితులు దేవస్థానం అందజేసిన తిరువడి సామాగ్రితో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. తిరువడి ధారణ చేసి ఆలయ ప్రాంగణం, శ్రీరామకోటి స్థూపాల చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ నిర్వహించారు. చివరకు శ్రీరామదీక్షితులు తమ తిరువడిని భద్రుని సన్నిధిలో సమర్పించారు. అనంతర దీక్షితులకు దేవస్థానం ఉచిత రామార్పణం (భోజనం) అందజేసింది. అలాగే శ్రీరామదీక్షితుల కోసం రాత్రి ప్రత్యేకంగా వెండి రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీరామదీక్షితుల కోసం మంగళవారం సీతారామ చంద్రస్వామి ఆలయంలో పట్టాభిషేకం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు పొడిచేటి సీతారామానుజాచార్యులు, అమరవాది విజయరాఘవన్, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయక్షేత్రంలో రిలాక్స్‌గా మంత్రి తుమ్మల


తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న మంత్రి తుమ్మల


ఖమ్మం, మే13(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పూర్తికావడంతో రాష్ట్ర వ్యవ సాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తన వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనుల్లో బిజీ అయ్యారు. సోమవారం సాయంత్రం తన స్వగ్రామం దమ్మపేట మండలం గండుగులపల్లి లోని ఇంటికి చేరుకున్నారు. తన పామాయిల్, మామిడి తోటలో సేద తీరారు. అక్కడ వ్యవసాయ పనులను పురమాయిస్తూ ఎన్నికల వాతావరణం నుంచి రిలాక్స్ అయ్యారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గోవిందాపురం క్రీడాకారుడు ఎంపిక


పోటీలకు ఎంపికైన శ్రీను

దుమ్ముగూడెం మే 13: జాతీయస్థాయి యూనివర్శిటీ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు గోవిందాపురం క్రీడాకారుడు ఏనిక శ్రీను ఎంపికయ్యాడు. శ్రీను కేయూ యూనివర్శిటీలో బీపీఈడీ విద్యనభ్యసిస్తున్నాడు. గత నెల 26, 27 తేదీల్లో కాకతీయ యూనివర్శిటీ క్రీడా మైదానంలో జరిగిన ఎంపికల్లో ప్రతిభ కనబర్చాడు. ఈనెల 13 నుంచి 18 వరకు బెంగుళూరు యూనివర్శిటీలో జరగనున్న సాఫ్ట్ బాల్ పోటీల్లో కేయూ యూనివర్శిటీ తరఫున ప్రాతినిథ్యం వహించనున్నాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీనును తాజా మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మీ, ఎంపీటీసీ భీమరాజు గ్రామ స్థులు అభినందించారు.

బావిలో మునిగి యువకుడు మృతి


సంతోష్ (ఫైల్)

కారేపల్లి మే13: ప్రమాదవశాత్తూ బావిలో మునిగి యువ కుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మాధారం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాధారం గ్రామానికి చెందిన తాటి సంతోష్‌కుమార్(23) స్నేహితులతో కలిసి మాదారం, గోవింద్‌తండాకు వెళ్లే మార్గంలో వ్యవసాయ బావిలోకి ఈత కోసం వెళ్లాడు. అయితే బావిలో నీరు లోతు తెలియక నీటిలో మునిగిపోయాడు. ఇది గమనించిన తోటి స్నేహితులు కేకలు వేయడంతో సమీపంలోని కొందరు వచ్చి రక్షించే ప్రయత్నం చేశారు. కాని అప్పటికే సంతోష్ కుమార్ మృతి చెందాడు. సంతోష్ హమాలి పని చేస్తుంటాడు. యువకుడు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

మహబూబాబాద్‌లో 68.60 శాతం పోలింగ్

» నేడు పూర్తి స్పష్టత ఇవ్వనున్న అధికారులు



మహబూబాబాద్, మే 13 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. అధికారికంగా సాయంత్రం 5 గంటల వరకు మహబూబాబాద్ లోక్‌సభ పరిధిలో 68.60 శాతం పోలింగ్ నమోదైంది. అయితే పూర్తిస్థాయి పోలింగ్ శాతంపై మంగళవారం స్పష్టత ఇస్తామని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆరుగంటల వరకు ఏమేరకు పోలింగ్ శాతం నమోదైందనేది స్పష్టత రానుంది.

మహబూబాబాద్ నియోజకవర్గంలో మొత్తం 15,32,366 మంది ఓటర్లుండగా 1,174 లోకేషన్లలో 1,809 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఇందులో 317 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లను గుర్తించి ముందస్తుగానే నిఘా పెంచడంతో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా ఎన్నికలు ముగిసాయి. ఏజెన్సీలోని ములుగు, ఇల్లెందు, పినపాక, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగ్గా.. నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.

మహబూబాబాద్ కలెక్టరేట్‌లోని ఎలక్షన్ కంట్రోల్ రూం నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో అనుసంధానం చేసి ఎల్ఈడీ లైవ్ స్ర్కీన్‌పై ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలను జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలకు తరలించారు. జూన్ 4న ఎన్నికల లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. కాగా, మంత్రి సీతక్క ములుగు మండలం జగ్గన్నపేటలో ఓటేశారు. ఎంపీ అభ్యర్థులు మాలోత్ కవిత, సీతారాంనాయక్, పోరిక బలరాంనాయక్ తమతమ స్వగ్రామాల్లో ఓటుహక్కు వినియోగించుకున్నారు.

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 15,32,366 ఓట్లు ఉండగా, ఇందులో 7,84,424 మంది స్ర్తీలు, 7,47,836 మంది పురుషులు, 106 మంది ఇతరులున్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు 70.86 శాతం, మహబూబాబాద్ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు 67.19 శాతం, వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సాయంత్రం 5 గంటల వరకు 73.01 శాతం, ములుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సాయంత్రం 4 గంటలకు 67.92 శాతం, పినపాక నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు 65.91 శాతం, ఇల్లెందు నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు 69.11 శాతం, భద్రాచలం నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు 64.72 శాతం ఓట్లు పోలయ్యాయి.


ఏపీలో టీడీపీ గెలవాలని ప్రత్యేక పూజలు

ఖమ్మంరూరల్‌,మే13: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి అత్యధిక స్థానాలు గెలుపొంది టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుతూ మండల పరిధిలోని నాయుడుపేట ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు సానబోయిన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అధ్యక్షుడు సానబోయిన శ్రీనివాస్ గౌడ్, నాయకులు వలసం వెంకటేశ్వర్లు, మల్లాదారి తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న టీడీపీ నాయకులు

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
ఖమ్మం
ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి



మంగళవారం 14 మే 2024



కారేపల్లిలో బారులుదీరిన ఓటర్లు



ఖమ్మం ఆటవీ అధికారి కార్యాలయంలో...





మధిర, వైరాలో బారులు తీరిన ఓటర్లు

పోలింగ్ ప్రశాంతం

ఖమ్మం లోక్‌సభకు 75.19 శాతం నమోదు

మధ్యాహ్నానికే వెలవెలబోయిన పోలింగ్ కేంద్రాలు

ఖమ్మం లోకసభ ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అధికారులు సమష్టిగా కృషి చేసి ప్రశాంత పోలింగ్ నిర్వహించారు. ఖమ్మం లోక్‌సభ పోలింగ్ 75.19శాతంగా నమోదైంది. అక్కడక్కడా ఈవీఎంలు మొరాయించగా, వెంటనే అధికారులు మరమ్మతులు నిర్వహించారు. పోలింగ్ సరళిని ఆయా పార్టీల నేతలు పరిశీలించారు. మధ్యాహ్నానికే పోలింగ్ కేంద్రాలు వెలవెలబోయాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తరహా ఉత్సాహం ఈ ఎన్నికల్లో కానరాలేదు. రాజకీయ నాయకుల్లోనూ జోష్ లేకుండా పోయింది. కాంగ్రెస్ ఏకపక్ష విజయం సాధించే అవకాశం ఉండగా, మెజార్టీపై ఎవరికి వారు లెక్కలేసుకుంటున్నారు.

వైరా నియోజకవర్గం 80.56

వైరా/సత్తుపల్లి/ మధిర/ ఖమ్మంరూరల్‌: వైరా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 80.56శాతం పోలింగ్ నమోదైంది. వైరా ప్రభుత్వ హైస్కూల్లోని 201 పోలింగ్ బూతులో ఎంపీ ఎన్నికల్లో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు తమ స్వగ్రామమైన కొండకొడిమలో, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ తమ స్వగ్రామమైన కొష్టాలలో ఓటుహక్కు వినియోగిం చుకున్నారు. వైరా మండలంలోని రెండు పోలింగ్ బూతుల్లో సోమవారం ఎంపీ ఎన్నికల్లో ఈవీఎంలు మొరాయించాయి. పోలింగ్ ప్రారంభ సమయంలోనే గరికపాడులోని ఓ పోలింగ్ బూతులో ఈవీఎం పనిచేయలేదు. వెంటనే దాని స్థానంలో కొత్త ఈవీఎంను ఏర్పాటుచేశారు. అలాగే గొల్లపూడిలోని 244పోలింగ్ బూతులో పోలింగ్ జరుగుతున్న సమయంలో ఈవీఎం మొరాయించింది. కొద్దిసేపు పోలింగ్ నిల్చి పోయింది. కొత్త ఈవీఎంను ఏర్పాటు చేసి పోలింగ్ కొనసాగించారు. వైరా మండలంలో సోమవారం జరిగిన ఎన్నికల సరళిని ప్రధాన పార్టీల ఎంపీ అభ్యర్థులు సందర్శించి పరిశీలించారు. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు వైరాతోపాటు తాటిపూడి తదితర గ్రామాల్లోని పోలింగ్ బూతులను సందర్శించారు.

కొణిజర్ల: మండలంలోని మొత్తం 61 పోలింగ్‌కేంద్రాలలో ఉదయం ఏడుగంటలకే పోలింగ్‌ప్రకియను ప్రారంభిం చారు. అంజనాపురం, తీగలబంజర, దిద్దుపుడి పలు చోట్ల కొంత సేపు ఈవీఎంలు మొరాయించాయి. తర్వాత యధావిధంగా ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఇతర దేశాలు వెళ్లిన యువతి, యువకులు ఉత్సాహంగా తమ ఓటుహక్కును వినియోగించారు.

సత్తుపల్లి నియోజకవర్గం 80.00శాతం

నత్తుపల్లి ఖమ్మం లోకసభ ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్‌లో సత్తుపల్లి సెగ్మెంట్‌లో 80.00శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7గంటల నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల ముందు బారులుదీరారు. గత అసెంబ్లీ ఎన్నికలలో మొత్తం 2,43,118మంది ఓటర్లు ఉండగా 87.43శాతం ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వేసవి దృష్ట్యా ఎండతీవ్రత ఎక్కువగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ఓటర్లు ఉదయం 7గంటల నుంచే పోలింగ్ కేంద్రాల ముందు బారులు దీరారు. మధ్యాహ్నం 12గంటల వరకు పోలింగ్ జోరుగా సాగింది. మధ్యాహ్నం నుంచి 2గంటల పాటు మంద కోడిగా పోలింగ్ అయినప్పటికీ సాయంత్రానికి పోలింగ్ శాతం ఆశాజనకంగా ముగిసింది. సత్తుపల్లి 220 పోలింగ్ కేంద్రంలో గంటసేపు మొరాయించింది. నిపుణులు వచ్చి మరమ్మత్తుల అనంతరం పోలింగ్ ప్రారంభమైంది. తల్లాడ మండలంలో 18వ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో 15 నిమిషాలు పోలింగ్ నిలిచింది. కల్లూరు మండలం చిన్న కోరుకొండిలో ఈవీఎంలో సాంకేతిక సమస్య కారణంగా 1.20గంటల పాటు పోలింగ్ నిలిచింది. వేంసూరు మండలం అడసర్లపాడులోని 262 పోలింగ్ బూత్‌లో వీవీ ప్యాడ్ ఆగిపోవడంతో 40 నిమిషాలు పోలింగ్ నిలిచి పోయింది. వీవీ ప్యాడ్ మార్చిన అనంతరం పోలింగ్ తిరిగి కొనసాగింది. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ సత్తుపల్లి పాత యూపీఎస్‌లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి కల్లూరు మండలం నారాయణపురంలో ఓటుహక్కు వినియోగించుకోగా మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, సతీమణి మహాలక్ష్మీ, కుమారులు భార్గవ్, తేజ్ బాలికోన్నత పాఠశాలలో ఓటుహక్కు వినియోగిం చుకున్నారు. బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు యూపీఎస్ ఓటుహక్కు వినియోగించుకున్నారు. కల్లూరు ఏసీపీ ఏరఘు దంపతులు బాలికల ఉన్నత పాఠశాలలో ఓటుహక్కు వినియోగించుకున్నారు.

మధిరలో పోలింగ్ 81.30 శాతం

మధిర: నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ ప్రశాంతం గా జరిగింది. నియోజకవర్గంలో 2,22,160 మంది ఓటర్లు ఉండగా 81.30శాతం పోలింగ్ నమోదైంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 80.00 నమోదైంది. ఉదయం 7గంట లకు ప్రారంభమైన పోలింగ్ తొలుత మందకొడిగా జరిగి నా తర్వాత ఊపందుకొంది. మధిర ఎమ్మెల్యే , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి సుందరయ్య నగర్‌లోని పోలింగ్ బూత్ 178 లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం దంపతులు బా లికోన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ పట్టణ ప్రాంతాలలో క న్నా గ్రామాలలోనే ఎక్కువగా జరిగింది. యువ ఓటర్ల కో సం సుందరయ్య నగర్‌లో ఏర్పాటుచేసిన మోడల్ పోలిం గ్ బూత్‌లో యువ ఓటర్లనుంచి అరకొర స్పందనే కనిపిం చింది. వృద్ధులు, పెద్దవారే వచ్చి ఓటు వేయడం కనిపిం చింది. అలాగే మహిళల కోసం బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లోనూ మహిళల సంఖ్య తక్కువగానే ఉంది. పోలింగ్ సరళిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పరిశీలించారు.

ముదిగొండ: మండల వ్యాప్తంగా మొత్తం 48212 మందికిగానూ 81శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ రామారావు తెలిపారు. ముదిగొండ మండలం క్రిష్టాపురం గ్రామంలోని 30వ పోలింగ్ బూతులో ఉదయం ఈవీఎం మొరాయించడంతో గంటసేపటి తర్వాత పోలింగ్ ప్రారంభమైంది.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ట్రెయినీ ఏసీపీ అవినాష్, సీసీఎస్ ఏసీపీ భోజరాజు, ఎస్ఐనరేష్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

చంటి బిడ్డను ఎత్తుకొన్న రఘురాంరెడ్డి

రఘునాథపాలెం: ఖమ్మం లోక్‌సభ పోలింగ్ మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 6గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. రఘునాథపాలెం, మంచుకొండ, చింతగుర్తి, మల్లేపల్లి, బూడిదంపాడు, పాపటపల్లిలో పోలింగ్ ఈవీఎంలు ఉదయం కొంత నెమ్మదించాయి. మంచుకొండ పోలింగ్ బూత్ వద్ద చంటిబిడ్డతో వచ్చిన బాలింత చేతిలోని బిడ్డను కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి ఎత్తుకున్నారు. తల్లి ఓటు వేసి వచ్చిన తర్వాత బిడ్డను ఆమెకు అందించారు. తర్వాత చింతగుర్తి, వేపకుంట్ల, వీ వెంకటాయపాలెం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

పాలేరు నియోజకవర్గంలో 83.30 శాతం

ఖమ్మంరూరల్‌: పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలేపల్లి, వడమటితండా, మంగళగూడెం కొత్తూరు, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు అరగంట పాటు మొరాయించాయి. మొరాయించిన ఈవీఎంల స్థానంలో అధికారులు కొత్తవాటిని అమర్చి పోలింగ్ ప్రక్రియను కొనసాగించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తన స్వగ్రామం తెల్దారుపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలైన ఎంవీపాలెం, తెల్దారుపల్లి, కాచిరాజుగూడెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సీపీ సునిల్‌దత్ సందర్శించారు. బందోబస్తును పర్యవేక్షించారు. శిక్షణ ఐపీఎస్ అధికారి మౌనిక మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి బందోబస్తును పర్యవేక్షించారు.

కామేపల్లి: మండలంలోని మొత్తం 35159మంది ఓటర్లకు 26429మంది ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. పోలింగ్ 75.16శాతం నమోదు అయింది. కామేపల్లి, ముచ్చర్ల, జాస్తిపల్లి పోలింగ్ కేంద్రాలను ఇల్లెందు మాజీఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పరిశీలించారు.

తిరుమలాయపాలెం:మండలంలో 50,058 ఓటర్లకుగాను 64 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఉదయం 7గంటల నుంచే బారులు తీరి 13గంటల వరకు ఓటేసేందుకు ఆసక్తి చూపారు. మధ్యాహ్నం వేళ ఓటర్ల ఆసక్తి చూపలేదు. పిండిప్రోలులో 26వ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మూడు నాలుగుసార్లు మొరాయించడంతో ఓటర్లు నానా ఇబ్బందులు పడ్డారు. ఈబూత్‌లో ఎమ్మెల్సీ తాత మధు తన ఓటు వేశారు.

నేలకొండపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 49229 మంది ఉండగా అందులో 42111 ఓట్లు పోలైనట్లు అధికా రులు తెలిపారు. 85.54 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం మండల పరిధిలోని కొత్తకొత్తూరులో పోలింగ్ ప్రారంభానికి ముందే ఈవీఎం ఒకటి మొరాయించింది. దాదాపు 20 నిమిషాల పాటు పోలింగ్ ఆలస్యంగా ప్రారం భమైంది. మాక్‌ఓటింగ్ పూర్తైన వెంటనే సాంకేతిక లోపంతో ఈవీఎం పని చేయక పోవటంతో, ఈవీఎంను సరిచేసి పోలింగ్‌ను ప్రారంభించారు.భైరవునిపల్లి గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు మరి కంటి ధనలక్ష్మి భైరవునిపల్లిలో తన ఓటును వేశారు. గువ్వ లగూడెంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య చిన్నపాటి వాగ్వాదం జరిగింది. బీఆర్ఎస్‌కు చెందిన కొంత మంది కాంగ్రెస్‌కు ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తుండగా, మాపార్టీలో చేరకుండా మాపార్టీకి ప్రచారం చేయటంలో అంతర్యం ఏమిటంటూ కాంగ్రెస్ శ్రేణులు నిలదీశాయి. దాంతో అక్కడి నుంచి వెళ్ళిపోయారు. కోరట్లగూడెంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు వాగ్వాదానికి దిగగా పోలీ సులు సర్దిచెప్పి పంపించేసారు. పైనంపల్లిలో క్యూ లైన్లలో మహిళలు తోపులాటకు దిగటంతో మహిళా పోలీసుల రాకతో సద్దుమణిగింది. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా తరపున ఆయన తమ్ముడు నామా కృష్ణయ్య పోలింగ్ సర ళిని పరిశీలించగా కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి తరపున మంత్రి శ్రీనివాసరెడ్డి తమ్ముడు ప్రసాదరెడ్డి, బీజేపీ అభ్యర్థి తరపున బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మండలంలో పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఖమ్మంపార్లమెంట్ స్థానం బీఆర్ఎస్‌దే

ఎమ్మెల్సీ తాతా మధు

తిరుమలాయపాలెం: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని ఎమ్మెల్సీ తాతా మధు సూదన్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పిండిప్రోలులో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇటీవలజరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపారని, 5 నెలల కాలంలోనే కాంగ్రెస్‌పై ప్రజలు విరక్తి చూపి బీఆర్ఎస్‌కు మద్దతు పలికారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు విశ్వసించే స్థితిలో లేరన్నారు. ఈఈకార్యక్రమంలో నాయకులు తాతా రవీందర్, చామకూరి రాజు, సీహెచ్ వెంకన్న, బిక్షం పాల్గొన్నారు.

ఎన్టీఆర్ నగర్‌లో తోపులాట

సత్తుపల్లిరూరల్‌: సత్తుపల్లి మునిసిపాలిటీలోని ఎన్టీఆర్ నగర్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద సోమవాట తోపులాట చోటుచేసుకుంది. ఉదయం 11గంటల సమయంలో పోలింగ్ కేంద్రానికి వద్ద గుమ్మిగూడిన కార్యకర్తలను పోలీసులు వెళ్లిపోమనడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది. వాగ్వివాదం కాస్తా తోపులాటకు దారితీయగా కిందపడిన రెహ్మాన్ కాలికి గాయమైంది. ఆదేసమయంలో ఎన్టీఆర్ నగర్ చేరుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి పోలీసులతో మాట్లాడటంతో వాగ్వివాదం సద్దుమణగగా క్షతగాత్రుడిని పరామర్శించి ధైర్యంచెప్పి ప్రథమ చికిత్స నిమిత్తం తన ఆసుపత్రికి తరలించారు. అనంతరం సీఐ టీకిరణ్ పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకుని కార్యకర్తలతో మాట్లాడి పంపేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల ఘర్షణ

తిరుమలాయపాలెం: మండలంలోని మేడిదపల్లి గ్రామంలో సోమవారం బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య పాతకక్షల నేపథ్యంలో ఘర్షణకు దిగారు. ఈఘర్షణలో రెండు పార్టీలకు చెందినవారుర ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈదాడిలో కాంగ్రెస్ వర్గీయులు మోర చంద్రారెడ్డి, విజయపాల్‌రెడ్డి, వరిగడ్డి వీరబాబు, దిన్నె లక్ష్మయ్య, బండ్ల రమేష్ లకు గాయాలు కాగా బీఆర్ఎస్‌కు చెందిన వారికి ఇద్దరికి గాయలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి వచ్చి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టారు.



సత్తుపల్లిలో ఓటుహక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర దంపతులు



కూసుమంచి మండలం రాజుపేటలో ఓటుహక్కు వినియోగించుకున్న కందాళ ఉపేందర్‌రెడ్డి



కల్లూరులో పొంగులేటి సుధాకరెడ్డి, మధిరలో ఓటుహక్కు వినియోగించుకున్న వాసిరెడ్డి రామనాథం దంపతులు



ఖమ్మంలో ఓటు హక్కు వినియోగించుకున్న ముప్పా విజయ్‌బాబు, పోటు రంగారావు, పాలేరులో రాయల..



ఓటుహక్కు వినియోగించుకున్న మానుకొండ, భాగం దంపతులు



సత్తుపల్లిలో భార్య ఉష్మశ్రీతో ఓటువేసిన కల్లూరు ఏసీపీ రఘుబాబు, కాంగ్రెస్ నేత దయానంద్



కామేపల్లిలో ఓటర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ



ఓటుహక్కు వినియోగించుకున్న కొండబాల, లింగాల, ధనలక్ష్మి



బోనకల్ లో పోలింగ్ సరళిని పరిశీలించి మహిళలతో మాట్లాడుతున్న నామ



తొలిసారి ఓటుహక్కు వినియోగించుకున్న యువతులు



వైరాలోని ఓ పోలింగ్‌బూతులో ఓటింగ్‌ను సమీక్షిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి



తల్లాడలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు



పిండిప్రోలులో ఓటు వేస్తున్న ఎమ్మెల్సీ తాతా



మధిరలో బందోబస్తును పరిశీలిస్తున్న సీపీ మధు



చంటిబిడ్డతో ఓటర్లు



కుటుంబ సభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్న డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్



తనికెళ్ల పోలింగ్‌కేంద్రంలో ఉదయం 7 గంటలకే అధికసంఖ్యలో ఓటేసేందుకు వచ్చిన ఓటర్లు





కూసుమంచిలో ఆదర్శ మహిళా పోలింగ్ కేంద్రం, కల్లూరు బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటలకు ఓటర్లు లేక వెలవెలబోతున్న పోలింగ్ కేంద్రం